
# విషవృక్షం



డాక్టర్ డి. శ్రీనివాసరావు

మా ఊర్ల కాలేజీలో చెప్పి చేరమంటూ వచ్చాయి ఆర్డర్స్. పేరు వినగానే అది అడవి ప్రాంతమని, పులులు భయంకరంగా ఉంటాయని భయపెట్టారు స్నేహితులు. పాములు, తేళ్ళు చీమల్లాగా తిరుగుతుంటాయని చెప్పారు ఒక తెలుగుమాష్టారు శ్రీనాథుడి పద్యాలు గుర్తుతెచ్చుకుంటూ. ఏది ఎలా ఉన్నా రాక రాక వచ్చిన ఉద్యోగం వదలక తప్పదు.

పెట్టె బేడాతో భయం భయంగా మాచర్ల చేరాను. క్రమంగా భయం కాస్తా పోయి ఆ ఊరమీ అభిమానం పెరిగింది. దీనికి కారణం తోటి లెక్చరర్స్, వాళ్ళ కలుపుగోలుతనం. వాళ్ళలో గోపాలరావు, ప్రకాశరావు, ప్రసాదరావుగార్లు ముఖ్యులు. మొదటి ఇద్దరు నాకన్నా నాలుగయిదేళ్ళు పెద్ద. నవ్వుతూ, నవ్విస్తూ ఉండేవారు.

ప్రసాదరావుగారు పూర్తిగా విరుద్ధం. వయస్సు నలభై అయిదుపైబడి ఉంటుంది. చాలా గంభీరమైన మనిషి. నాకు మొదట పరిచయంలోనే గౌరవ భావం కలిగింది. ఆయన్ని మాష్టారు అని పిలుస్తుండేవాడిని. ఆయన జీవితంలో అనేక అనుభవాలు సంపాదించినవ్యక్తి. ఆయనకు తెలియని విషయం లేదు. ఆగాపి మాట్లాడలేని టాపిక్ లేదు. ఉద్యోగ ధర్మానికి వస్తే... చాలా స్ట్రిక్ట్. ముక్కుకి సూటిగా పొయ్యేరకం. తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడే వ్యక్తి. అందుకే ఎక్కడా ఇముడలేక పోయారు. ఆంధ్రదేశమంతా తిప్పి పనిష్మెంట్‌గా మాచర్ల వేశారట. కాని ఆయన ముఖంలో కాని, మాటల్లో కాని ఆ బాధ ఎప్పుడూ కనిపించేది కాదు. జీవితంలో ఆయన దగ్గర మంచి నేర్చుకో వల్సింది ఎంతో ఉన్నది. అందుకే మా ఇద్దరిలో నేనెప్పుడూ శ్రోతనే.

మా స్నేహం గురించి వెక్కిరించిన స్టాఫ్ మెంబర్స్ లేకపోలేదు. కాని నేను మాత్రం అది వరంగా భావించేవాడిని.

* * *

ప్రతి సంవత్సరం వచ్చినట్టే ఆ సంవత్సరమూ వచ్చాయి పరీక్షలు. నేను, మాష్టారు ఒకే రూములో ఇన్విజిలేటర్స్‌గా ఉన్నాం.

"ఆ ప్రెసిడెంట్‌గారబ్బాయి మురళీధర్ ఎటువంటివాడు?"— మాష్టారు అంత సడన్‌గా ఎందుకు అడిగారో అర్థం కాలేదు. మురళీధర్ ఓ మూల కూర్చుని పరీక్ష వ్రాస్తున్నాడు. నేను వాళ్ళ క్లాసుకి జువాలజీ చెప్పేవాడిని.

"ఆఁ... పరవాలేదు" అన్నాను.

"అదికాదు, ఎలా చదువుతాడు అని."

"చదువా... లాభం లేదండి. మొన్న ప్రాక్టికల్ పరీక్షల్లో మార్కులు వేయించమని, వెయ్యి రూపాయలు ఇస్తానని కబురు చేశాడు ఆ ప్రెసిడెంట్‌గారు."

"ఒప్పుకున్నావా" ఆదుర్దాగా అడిగారు.

"లేదు— కాని ఎక్స్టర్నల్ ద్వారా మార్కులు గుప్పించారు."

ఓ నిట్టూర్పు విడిచారు మాష్టారు.

మధ్యలో నేనలా కాంటీన్‌కి వెళ్ళొచ్చేసరికి మాష్టారు మురళీధర్‌ని కాపీ పట్టుకుని బయటకు పొమ్మంటున్నారు. వాడేమో ససేమిరా వెళ్ళనంటున్నాడు. ఇలా అరగంట వాదన తరువాత మాష్టారివైపు తీక్షణంగా చూస్తూ వెళ్ళిపోయాడు.

మాష్టారు రిస్క్ తీసుకుంటున్నారేమో ననిపించింది. అదే విషయం ఆయనతో అంటే ఒక నవ్వు నవ్వారు. 'నాకు చెప్తున్నావా' అన్నట్టుంది ఆ నవ్వు.

సాయంకాలానికల్లా కాలేజ్ అంతా మాష్టారు గురించే అనుకుంటున్నారు. కొరివితో తల గోక్కొడని, ప్రిన్సిపాల్ కంగారు పడుతున్నాడు. ఆ దెబ్బతో ట్రాన్స్‌ఫర్ ఖాయం అనుకుంటున్నారు స్టాఫ్ మెంబర్స్. 'అయితే ఈ పీడ వదులుతుందిప్పుడూ' అనుకుంటున్నారు కొంతమంది విద్యార్థులు.

మురళీధర్ వాళ్ళు మాష్టారిని కొట్టాలని చూస్తున్నారని మరో విద్యార్థి కథనం.

'మంచిపనిచేశాడు' అని ఒక్కరూ అనలేకపోవటం బాధ వేసింది.

సాయంత్రం మాష్టారి ఇంటికి వెళ్ళేసరికి ఏదో పుస్తకం చదువుతూ పడుకుని ఉన్నారు. ఆయనకి ఏమీ కుట్టినట్లు కూడా లేకపోవడం ఆశ్చర్యం వేసింది.

"మిమ్మల్ని ట్రాన్స్‌ఫర్ చేయిస్తానని ప్రెసిడెంట్ శపథ చేశాడట" అన్నాను.

"అమ్మాయ్ కాఫీ పట్రా" ఇంట్లోకి కేకేసి "నా సర్వీసులో ఇంతవరకు చూడనివి మరో నాలుగు జిల్లాలున్నాయి. ఇప్పుడు ట్రాన్స్‌ఫర్ అయితే అవి చూసే అవకాశం దొరుకుతుందేమో. ఎవరో ఏదో చేస్తారని మనం మన నియమాలు, సిద్ధాంతాలని ఎలా వదులుకుంటాం. ఆ మాటకొస్తే నువ్వు ప్రాక్టికల్స్‌లో మురళీధర్‌కి మార్కులు ఎందుకు వెయ్యలేక పోయావు. అంగవోయ్, ఉపాధ్యాయ వృత్తే అలాంటిది. ఆ కుర్చీలో కూర్చుండే వరికి తన, మన మరచిపోతాం. అలా చెయ్యలేని వాడు ఈ ఉద్యోగానికి అనర్హుడు. అలాంటి అనర్హులు మరే ఇతర ఉద్యోగాలకు పనికిరాక ఈ ఉద్యోగానికి రాబట్టే మన విద్యావ్యవస్థ ఇలా ఏడ్చింది. దీన్ని బాగు చెయ్యాలంటే నీలాంటి యువకులు ఎంతో అవసరమోయ్! మన ఒక్కళ్ళ వల్ల ఏమవుతుంది అని ఎవరికి వారు అనుకుంటే ఎలా?

ప్రతివాడు విద్యకు అర్హుడే అనే ఈ ప్రభుత్వం గుడ్డి వాదనే దీనికి కొంతవరకు కారణమోయ్. విద్యాలయాలను కులమత సంఘాలుగా చేసారు. ఇవి ఇక విద్యాదానానికి పనికి రావోయ్. మన జాతిపిత వేటినైతే తొలగించాలని ప్రయత్నించారో ఆ కులమత తత్వాలని ఏదో ఒక రూపంలో ప్రోత్సహించారు మన రాజకీయ నాయకులు. ఒకరిపై ఒకరికి కక్ష, ద్వేషం పెంచారు. ఈ వర్గ పోరాటాలను స్వప్రయోజనాలకు వాడుకుంటూ తమ పదవుల్లో కొనసాగారు. ప్రజలను ఆ మత్తుమందు నుంచి తేరుకోలేని పరిస్థితికి తీసుకొచ్చారు. దీన్ని ఆసరాగా తీసుకుని పెట్టుబడి దారులంతా ఏకమై మరింత స్వైర విహారం చేసి దేశం ఆర్థికంగా ముందుకు పోకుండా చేసారు"-నేటి వ్యవస్థమీద ఉన్న కసిఅంతా వెళ్లగక్కారు. ఆయన ఆవేశంచూస్తుంటే భయం వేసింది.

యూనివర్సిటీకి స్పాట్ వాల్యుయేషన్‌కి వెళుతూ విజయవాడ ప్లాట్ ఫాం మీద రైలుకోసం ఎదురుచూస్తున్నా. కొంచెం దూరంలో ఫిజిక్స్ హెడ్ నరసింహారావు గారు, ప్రెసిడెంట్ రామిరెడ్డిగారు నావైపుగానే వస్తున్నారు


"ఏం మాస్టారు! ఎక్కడి దాకా?" అని పలకరించాను.

"ఆ... వాల్తేరండీ.. రెడ్డిగారి కేసు పనండం కేసు" హడి హడిగా మాట్లాడుతూ వెళ్ళిపోయాడు.

ట్రైన్ రాగానే కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కుతుండగా ఫిజిక్స్ హెడ్ రెడ్డిగారితో కలిసి ఫస్ట్‌క్లాస్ బోగిలోకి ఎక్కుతూ కనిపించాడు. 'రెడ్డిగారిదేదో పెద్ద పనేనన్నమాట' అనుకున్నా.

* * *

సాయంత్రం నేను, మాస్టారు చంద్ర వంక ఒడ్డుకి షికారుకెళ్ళి వస్తుండగా వెనకనుండి మురళీధర్ సైకిల్ మీద దూసుకొచ్చి— "ఇదుగో పంతులూ... మా రిజల్ట్స్ వచ్చాయి. నాకు ఫస్ట్‌క్లాస్ వచ్చింది ఈ పేపరులో నా నంబర్ అండర్‌లైన్ చేసుంది




ఆ మీ కోరిక తీరేందుకు నేడే పథకం వేయండి. వెనువెంటనే స్టేట్ బ్యాంక్‌కి విచ్చేయండి.

తల్లిదండ్రులందరూ తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు గురించి కలలు కంటారు. అయితే కాలమన్నది ఎంత వేగంగా సాగిపోతుందో ఆ రేపన్నది ఎంత త్వరగా వచ్చేస్తుందో ఏ తల్లి దండ్రీ ఊహించరు. దూరదృష్టి లేక పోవడం వల్ల ఆలోచించి పథకం వేయక పోవడం వల్ల ఎన్నో సార్లు మన కలలన్నీ కల్లలయి పోతాయి.

స్టేట్ బ్యాంక్‌లో మా వద్ద ప్రతివారి కల నిజమయేందుకు ప్రతివారి కోసం ఒక్కొక్క పథకం ఉంది—రీఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (తిరిగి మదుపు ప్రణాళిక), రికరింగ్ డిపాజిట్ స్కీమ్ (పునరావృత్తి డిపాజిట్ పథకం), సేవింగ్స్ ఎకౌంట్ (సేవింగ్స్ ఖాతా), టర్మ్ డిపాజిట్, జనతా డిపాజిట్, మైనర్ల ఎకౌంట్ (మైనర్ల ఖాతా), పెరినియల్ పెన్షన్ ప్లాన్ (నిరంతరం పింఛను ప్రణాళిక)-వీటిలో మీకు అనువైన దానిని ఎన్నుకోండి.

పొదుపు చేసేందుకు

స్టేట్ బ్యాంక్

భారతదేశంలో అత్యంత పెద్దదైన బ్యాంక్

CHAITRA-SBI-628

పురుషులకు ఠీవైన రూపంకోసం
శేషశైలా
వేర్‌వెల్
బనియన్లు-డ్రాయర్లు
లక్ష్మీగణేశ వారి విశిష్ట ఉత్పాదన

తెలుగు పుస్తకములు
1. స్త్రీ వైద్యము (స్త్రీరోగములకు) రు. 15
2. క్షైణ్య నివారణము (మంతులనివారిణి) రు. 15
3. గర్భనిరోధమార్గాలు (బొమ్మలతో) రు. 10
4. మంచిమంచి హాస్యకథలు రు. 9
5. స్వప్నశాస్త్రము వాటి ఫలితములు రు. 15
6. దాంపత్య రహస్యాలు రు. 10
7. స్వప్నాలు వాటి వివరాలు రు. 9
8. కామసూత్రాలు రు. 10
9. ధనార్జన మార్గాలు (చిన్నపరిశ్రమలు) రు. 10
10. 500 రోగములు వాటినివారణకు మందులు రు. 30
పుస్తకములకు పోస్టేజి ఉచితం
రు. 2-00 M. O. పంపినవారికి V.V.P. పంపబడును.
ఉషా బుక్ సెంటర్
గాంధీనగరం, రాజపల్లియం-1

నూతన నటీనటులు కావలెను
ప్రస్తుతం నిర్మాణంలో వున్న మా క్రొత్త సాంఘిక తెలుగు కథా చిత్రమునకు కొందరు నూతన నటీనటులను కొన్ని ముఖ్యమైన పాత్రలకు పరిచయం చేయదలచినాము ఆసక్తి కల్గి మంచి ట్యాలెంట్స్, అందం వున్నట్టి నటీమణులు (18 నుండి 25 సం.) మరియు నటులు (25 నుండి 30 సం.) తమ పూర్తి వివరాలు మరియు ఫోటో కాపీలను ఈ క్రింది చిరునామాకు పంపవలెను.
సంగీత్ చిత్ర
667, 10 వ వీధి, హిమయత్ నగర్,
హైదరాబాదు—500029.

# విషవృక్షం

గాసుకో. కాపీ పట్టుకుని ఏమి సాధింగావ్?" పేపర్ మాష్టారి ముఖాన కొట్టి భయంకరంగా నవ్వుతూ వెళిపోయాడు

ఈ హఠాత్ సంఘటన నాకు ఆశ్చర్యాన్ని, భయాన్ని కలిగించింది. నోట మాట రాలేదు. మాష్టారు మాత్రం విప్పటిలాగ ఏమి జరగనట్టున్నారు. ఆయన ఓర్పుకి జోహారు!

ఈ సంఘటన ఆ రోజు యూనివర్సిటీలో నేను విన్న సంభాషణ గుర్తుతెచ్చింది.

ఆ రోజు ఏదో పని మీద యూనివర్సిటీ రిజిష్ట్రార్ ఆఫీసుకి వెళ్ళినప్పుడు అక్కడ (పెసిడెంట్, ఫిజిక్స్) హెడ్ ఓ ఉన్నతాధికారితో మాట్లాడుతున్నారు. ఆయనేమో 'ఇంత చిన్న విషయానికి మీరు రావాలా?.. ఎవరి ద్వారానో కబురంపిస్తే నేను చూసే వాడిని కదా' అని మొహమాట పడుతున్నాడు. బేరం మాత్రం వదిలేందుకు తగ్గడు అతని వరో చెప్పటం అందుకు వీళ్ళు గ్రహించటం గుర్తొచ్చింది డిగ్రీ అవకుండా మూడ ... నికి. ఫస్ట్ క్లాస్ తెప్పించటానికి ఖరీదు పదివేలన్నమాట... భారతదేశంలో ప్రతి పనికి కొంత రేటుందని ఓ మధ్య విదేశీ పాశ్చాత్యుడు అన్నమాట నిజమనిపించింది.

ఈ సంగతంతా మాష్టారితో చెపితే "కక్కుర్తితో ... రాజకీయ నాయకులకు

వనితలకు మనవి
కొత్తరకం వంటలు
క్లుప్తంగా వ్రాసి పంపితే
త్వరగా పరిశీలించ వీలు —సం.

ముడుగులొత్తే వాళ్ళున్నంతకాలం ఇలా ప్రతిపనీ అవుతుంది" అన్నాడు.

వేసవి శలవల తర్వాత కాలేజి తెరిచే ముందే మాష్టారిని రాయచోటి ట్రాన్స్‌ఫర్ చేసినట్టు ఆర్డర్స్ వచ్చాయి. మాష్టారు వెళ్ళిపోతుంటే నాకు ఏడుపు వచ్చింది నాకు ట్రాన్స్‌ఫర్ వస్తే బాగుం డనిపించింది.

నా ప్రయత్నమేం లేకుండానే పాలకొల్లు ట్రాన్స్‌ఫర్ అయింది.

మాష్టారు రాయచోటిలోనే ఉన్నారు.

మురళీధర్ నాతె ర్ లో ఏమ్మెస్సీ చదువుతున్నట్టు ఎవరో చెపితే తెలిసింది

మూడేళ్ళు గడిచాయి.

మాష్టారిని కందుకూరు ట్రాన్స్‌ఫర్ చేసారు

మురళీధర్ గురించి పూరిగా మరచి పోయే ప్రయత్నం చేస్తాలి.

కాలేజీ సాంస్కృతిక ఉత్సవాలు జరగబోతున్నాయి. ముఖ్య అతిథి సబ్ కలెక్టర్ 'మురళీధర్' అని ఉంది ఆహ్వాన పత్రికలో.

ఆ మురళీధర్ గురు కొచ్చాడు. ఛ ఛ, వాడి తెలితేటలకి సబ్ కలెక్టర్ పదవి కూడా ... ఎక్కడో బస్ స్టాండ్ లో తిరుగుతూ ఉంటాడని అనిపించింది. అంతేకాని వాడిని సబ్ కలెక్టర్ హోదాలో వహ్వానించటానికి మనసు అంగీకరించలేదు.

"ఏమిటోయ్! ఆహ్వానపత్రికను అంత శ్రీవంగా చూస్తున్నావు?" అంటూ పక్కనే కెమిస్ట్రీ వెంకట రెడ్డి.


"... మిటిలేదు, ఈ మురళీధర్..."

"అతను మా బంధువే — వాళ నాన్న రామిరెడ్డి ఎమ్. ఎల్. ఏ. నాకు నానమ్మయ్య వరస అవుతాడు. వీడు చిన్నప్పుడు ఎంత జులాయి వేధించుకున్నారు. అందుకూ పరీక్షరాయనుకున్నాం. కానీ వాళ్ళ నాన్న పలుకుబడితో స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ ఉద్యోగం సంపాదించాడు. అంటే ఇప్పుడు ఓ వెలుగు వెలుగుతున్నాడు."

కడుపులో దేవినట్టయింది.

అయితే దీనికి బేరం పెట్టుంటాడు. డిగ్రీలో ఫస్ట్ క్లాసుకి పదివేలయితే, ఫస్ట్ క్లాస్ ఆయిన ఉద్యోగానికి లక్ష సమర్పించుకొని ఉంటాడు.

సొంత సొమ్మయితే కదా, బాధ పడటా

చతుర్థ వర్ధంతి
కొడాలి విక్రమరావు

జననం : 14-1-1956
మరణం : 21-6-1976
నీవు మమ్ములను వదలి అపుడప్పుడే నాలుగేళ్లయిననూ, నీ ఎడబాటు మాకు తీరని లోటుగానే యున్నది. నీ స్మృతులు మా మదిలో పీడక మెదులుచునే యున్నవి.
తండ్రి : కొడాలి మధుసూదనరావు.
తల్లి : వెంకట రత్నబాయమ్మ.
అన్న : ప్రభాకరరావు. వదిన : వీరకుమారి.
బావ : వి శరత్ బాబు చెల్లెలు : సుందరి. మరియు
బంధుమిత్రులు, గాంధీజీ కాలనీ, గుణదల, విజయవాడ.

నికి వజల నుండి రాబట్టిందే కద తర తరాల నుంచి వస్తున్నదే, కాకులను కొట్టి గద్దలకు వెయ్యటం.

ఆరోజే ఫంక్షన్. అనుకున్న దానికన్నా జరగంట ఆలశ్యంగా వచ్చాడు ముఖ్య అతిథి సబ్ కలెక్టర్ మురళీధర్.

ప్రిన్సిపాల్, మిగిలిన కొద్దిమంది లెక్చెరర్స్ నమస్కారాలతో లోపలికి తీసుక వెళ్ళారు. కాఫీ ఫలహారాలు అయిన తరువాత సభ ప్రారంభమైంది.

తప్పనిసరై ఒక మూలగా బెంచీ మీద కూర్చున్నాను.

సబ్ కలెక్టర్ ఎంత గొప్పవాడో, ఎంత సద్గుణ వంతుడో ప్రిన్సిపాల్ వివరించిన తరువాత కరతాళ ధ్వనుల మధ్య మైక్ అందుకున్నాడు మురళీధర్.

నేడు విద్యార్థులకు తగిన క్రమశిక్షణ లేదన్నాడు ఎక్కడ చూసినా సమ్మెలు, ఆందోళనలు — చదువు మీద శ్రద్ధ తగ్గిందన్నాడు. చదివించి పైకి తేరే ఉద్దేశ్యం వెనక్కినెట్టి దొంగ దోవలు వెతుకుతున్నారు— తమ ధ్యేయం నెరవేర్చుకునేందుకు ఎంతటినీచమైన మార్గాన్నైనా అవలంబిస్తున్నారు. ఉపాధ్యాయులంటే భయం, భక్తి నశించాయన్నాడు. పెద్దవారంటే గౌరవం పోయిందన్నాడు. దీనికి కారణం తల్లిదండ్రులది, ఉపాధ్యాయులదీ... ఇంకా ఏదో మాట్లాడుతున్నాడు.

ఇక ఆ సభలో ఉండటానికి నాకు సాధ్యపడలేదు. స్టాఫ్ రూమ్‌కి చేరుకునే సరికి మాష్టారు వ్రాసిన ఉత్తరం టేబిల్ మీద ఉంది.

అక్కడ కూడ ఓ రాజకీయ నాయకుడి ఇంధుసర్కంలో ఎవరినో డిబార్ చేయించారని, తప్పుడు కేసు బనాయించి నిర్బంధంగా పదవీ విరమణ చేయించారట... అదీ సారాంశం.

"ఈ శిక్షణ వ్యవస్థలోంచి ఏదో విధంగ బయట పడినందుకు నాకెంతో సంతోషంగా ఉంది బాబు"— ఇదీ ఆయన ఉత్తరంలో చివరి మాట.

"హే భగవాన్! నన్ను కూడ త్వరలో ఇందులోంచి బయట పడేలా చూడు"— అనుకుంటూ ఇంటి ముఖం పట్టాను.

(లెక్చరర్‌గా నాకుకలిగిన ఒక అనుభవం ఆధారంగా.)


# జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



## జలుబును పోగొట్టుకోవచ్చు


ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

## జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్లు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

## కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



# కోల్డరిన

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-84-222 TL